

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8


## అభ్యర్థులూ డబ్బు ధారపోసి ఆగం కావద్దు

- కేంద్రం నిధులతోనే పల్లెల్లో ప్రగతి
- బిజెపి మద్దతు దారులను గెలిపించండి 10 లక్షల నిధులు ఇస్తా
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డీకే అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు అప్పులు చేసి డబ్బులు ధారపోసి ఆగంకావద్దు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపి డి కే అరుణ కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాను రానూ ఎన్నికల్లో డబ్బు ప్రభావం పెరిగిపో యిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో ఒక్కో పంచాయితీలో ఓటుకు వెయ్యి నుంచి 6వేల రూపాయలు దారపోధారని అలాగే ఏకగ్రివ ఎన్నికలకోసం లక్ష లు దారపోశారని అన్నారు. అభ్యర్థులు అప్పులు చేసి డబ్బులు ధారపోసి ఆగం కావద్దు అని సూచించారు. రెండవ విడత 14వ తేదీన జరగబోతున్నాయనీ ఇప్పుడైనా అభ్యర్థులు జాగ్రత్త పడాలని కోరారు. ప్రజలు కోరుకునేది గ్రామ అభివృద్ధి, అందుబాటులో ఉండే వ్యక్తిని సర్పంచ్ లుగా ఎన్నుకోండనీ సూచించారు. ప్రస్తుతం డబ్బు ప్రభావం పంచాయతీ ఎన్నిక ల్లో కనిపిస్తుండటం విచార కరమని అన్నారు.డబ్బులు పెట్టీ గెలిచిన నేతలకు, పను లు చేయాలనే ఆలోచన ఉండదనీ అన్నారు.గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్,బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన నిధులు శూన్యం అన్నారు. చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి చీఫ్ హెూదాలో సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారనీ ఇంతవరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదనీ విమర్శించారు.






## ఎటువంటి ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**సూర్య, వనపర్తి ప్రతినిధి** :జిల్లాలో ఈనెల 14వ తేదీన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆయా మండలాల్లో సాయంత్రం ఐదు గంటల తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.రెండో విడత ఎన్నికలు జరిగే వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 గంటల) వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎటువంటి బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని తెలిపారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా ఇతర ప్రాంత వాసులు ఉంటే వెళ్లిపోవాలని సూచించారు.శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14వ తేదీన పోలింగ్, ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం,అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాం తంగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - అభివృద్ధిని చూసి పట్టం కట్టండి - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, సూర్య న్యూస్:** రాష్టంలో కాంగ్రెస్ ప్రజపాలనలో చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి పంచాయితీ ఎన్ని కలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థు లకు పట్టం కట్టాలని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. పంచాయితీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోమటి కుంట, దత్తారం, జీలుగుపల్లి, జీలుగుపల్లి తాండ, కొత్తకుంట పల్లి, అవుసలి కుంట, కెసి తాండ, రాయవరం, క్యాంపు రాయవరం, ధారారం, లింగాలలో రోడ్‌షోలో ఆయన పాల్గొని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ద్వారా రాష్ట్రం పురోగతి జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గతప్రభుత్వ హాయంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అవసరాలు, గ్రామీణ ప్రాంత సమస్యలు పట్టించు కోకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి

మిగతా 2లో




# జనం మెచ్చిన నాయకుడిగా సేవ చేస్తా

## - మీరు ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
## - సర్పంచ్ అభ్యర్థి జయరాములు



**మల్దకల్ సూర్యన్యూస్:** ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే జనం మెచ్చిన నాయకుడిగా ప్రజలకు సేవ చేసుకుంటానని తనను గెలిపించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జయరాములు అన్నారు. గత మూడు రోజుల నుండి మల్దకల్ మండలం పావనం పల్లి గ్రామంలో ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ఈ రెండవ అవకాశం ప్రజలు తనకు బాధ్యతగా అప్పగించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసే భాగ్యం కల్పించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ 24 గంటల జయరాములు అని పిలిస్తే పలికే తనకు ఓటు వేసి గెలిపించి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

# పండుగలు సోదర భావాన్ని పెంచుతాయి



**పాలమూరు సూర్య న్యూస్:** పండుగలు ఒకవైపు దేశాభివృద్ధికి దోహదం చేస్తూనే విభిన్న మతాల కులాల మధ్య సోదర భావం పెంపొందిస్తాయని ఆల్మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్‌షాఖాదితో కలిసి టీజీ ఆర్టీసీ మహబూబ్నగర్ డిపో ముస్లిం కార్మికుల ఏర్పాటు చేసిన గార్మి పండుగ లో పాల్గొని మాట్లాడారు. నైజాం స్టేట్లోనే దేశంలోని మొట్టమొదటిసారిగా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించబడిందని పట్టి రవాణా సౌకర్యం నేడు వివిధ స్థాయిలో అభివృద్ధి పథంలో ప్రయాణించిందని ఇది తెలంగాణ ప్రజలకు వరదాయనీ గామారిందని వారు పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారికి పని భారం పని ఒత్తిడి చాలా ఎక్కువైందని ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడం వల్ల ఆక్యుపెన్సి శాతం పెరిగి కార్మికుల్లో పని ఒత్తిడి తీవ్రంకావడం వల్ల అసహనం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఆర్టీసీలో నియామకాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమం లోడిప్యూటీ డిఎం లక్ష్మీ వర్మ మరియు కవిత డిపో మేనేజర్ సుజాత సిఐలు రాంజీ ఏఎం కవిత భాను బేగంలతోపాటు మైనార్టీ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ యాదయ్య



**అమరచింత, సూర్య న్యూస్:** రెండో విడతలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఎన్నికలను పగడ్బందీగా జరపాలని అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) యాదయ్య ఆదేశించారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బ్యాలెట్ పేపర్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన కోరారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు బాధ్యతగా ఎన్నికలను విజయవంతం అయ్యేటట్లు చూడాలని అధికారులకు ఆయన కోరారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం రెండో విడత ఎన్నికల కోసం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసిందని గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఎన్నికలను అధికారులు బాధ్యతతో నిర్వర్తించాలని కోరారు. ఎన్నికల విధులకు హాజరైె అధికారులకు పలుసూచనలు సలహాలను చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ రవికుమార్, ఎంపీఓ. నరసింహయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రఘు, మధు, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగం గా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధన లను అనుసరిస్తూ నిర్వహిం చిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలిం చారు. ఒక్కో మండలం వారీ గా ఆయా గ్రామ పంచాయ తీల సర్పంచ్, వార్డు స్థానా లకు ఎన్నికల పోలింగ్ విధు లు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 828 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమై జేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

## - గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**మల్దకల్ సూర్య న్యూస్:** సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట, దాసరపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిల గెలుపు కోరుతూ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి... గత 10 ఏళ్లు కేసీఆర్ చేసిన అభివృద్ధి మళ్ళీ చేసి చూపిస్తామని బాసు హనుమంతు నాయుడు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. అందుకే ప్రజల్లో రేవంత్ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.కాంగ్రెస్ నుంచి పోటీలో అభ్యర్థులు ఓట్లు అడగడానికి వెళ్తే గ్యారెంటీలపై నిలదీయాలన్నారు .రైతులు, సాధారణ ప్రజల మద్దతు బీఆర్ఎస్ వైపే ఉందన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈనెల 14వ తేదీన గురువారం జరిగే సర్పంచ్ ఎన్నికలు మన అభ్యర్థుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, మధుసూదన్, తిరుమలేష్, అవనిశ్రీ, వీరేష్ గౌడ్, రమేష్, మధు, బడేసాబ్, తిమ్మతి గౌడ్, నరసింహులు, రవి, గోవిందు, వెంకటేష్, నరేష్, ఆంజనేయులు, రాజు, రామ్, రంగన్న, రాజేష్, కిషోర్, భాస్కర్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** సెకండ్ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడతలో భాగంగా ఊట్కూర్ మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శుక్రవారం డిసెంబర్ 12న ప్రారంభమైంది. మండల పరిధిలోని మొత్తం 23 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 20 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను అధికారులు నిర్వహించారు. మొదటి రోజు ఓటింగ్ ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగింది. ఎంపీడీవో కిశోర్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను శుక్రవారం సజావుగా సాగింది. ఇప్పటి వరకు సర్పంచ్ పదవికి 108 ఓట్లు, అలాగే వార్డు సభ్యుల స్థానాలకు 98 ఓట్లు నమోదయ్యాయి. ఈరోజు డిసెంబర్ 13న రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను అదే సమయాల్లో నిర్వహించనున్నాం అని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలో పోలీసులు భద్రతను పెంచి చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.

# దేవరకద్ర తపోవన్ హైస్కూల్లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండలంలోని డోకూరు సమీపంలో గల తపోవన్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులచే తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రములకు సంబంధించి వివిధ అంశాల పట్ల ప్రతిభాపాటవాలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, స్వామి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, శ్రావణి పాల్గొన్నారు.

# గురకొండ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాను

## - కాంగ్రెస్ అభ్యర్థి గౌని అనసూయ రామచంద్ర రెడ్డి

**దేవరకద్ర సూర్య న్యూస్** :.దేవరకద్ర మండలం గూర కొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గౌని అనసూయమ్మ రామచంద్రారెడ్డి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ మొదటిసారిగా సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం వచ్చింది కావున సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని గ్రామంలో అభివృద్ధికి కావలసిన అవసరాలను తీర్చడానికి మీ యొక్క సహాయ సహకారాలతో సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెల్లె విధంగా కృషి చేస్తానని కావున మీ యొక్క అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను కోరారు ఇట్టి కార్యక్రమంలో మహిళలు యువకులు పాల్గొన్నారు..

# హాజిలాపూర్ గ్రామ అభివృద్ధి మా లక్ష్యం : సర్పంచ్ అభ్యర్థి. జ్యోతి ప్రభాకర్ గౌడ్

**దేవరకద్ర సూర్యన్యూస్ :** హాజీలాపూర్ గ్రామాన్ని అభివృద్ధి గ్రామంగా మార్చడమే నా లక్ష్యం అంటూ.అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ హాజిలాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జ్యోతి.ప్రభాకర్ గౌడ్.అన్నారు. గ్రామంలోని గడప గడప తిరుగుతూ ప్రచారం చేస్తూ ఓటర్ల దగ్గర అవకాశం ఇవ్వండి గ్రామానికి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రజలను కోరుతూ. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ కోరారు . సర్పంచిగా గెలిచిన వెంటనే మొదటగా గ్రామంలోని సిసి రోడ్లు . వీధిలైట్లు . తాగునీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేస్తానని వారు అన్నారు వారి వెంట.మాజీ సర్పంచ్ బుచ్చారెడ్డి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాక గ్రామీణ ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ గ్రామీణాభివృద్ధికి పాటుపడుతూన్నామని అన్నారు. మహాత్మా గాంధీ కన్న కలలను నిజం చేసే విధంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిసి రోడ్లు, మురుగునీటి కాల్వలకు నిర్మాణం, విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం వంటివి కల్పిస్తూ గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా వారు ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా మరిన్ని నిధులు సాధించి అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు కోమటికుంట సంకి శ్రీరాములు, జిలుగుపల్లి పాండు నాయక్, కొత్త కుంటపల్లి జ్ఞానేశ్వర్ రెడ్డి, అవుసలి కుంట కొడవత్ మంగమ్మ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, క్యాంపు రాయవరం నాగవేణి నాగరాజు, లింగాల పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శు క్రవారం ఈ సందర్భంగా పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ వివిధ పార్టీలలో పోటీ చేస్తున్న బిసి సర్పంచు, వార్డు, అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు బీసీ లందరూ ఏకమై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు, ఓటు అనే ఆయుధం మనకు అంబేద్కర్ ఇచ్చారని, ఆ ఓటుతోనే మన తల రాతలు మార్చుకోవాలని పెద్దయ్య యాదవ్ సూచించారు, ప్రభుత్వాలు ఎన్ని మారినా బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయే తప్ప బీసీలకు తగిన న్యాయం జరగడం లేదన్నారు, గ్రామస్థాయి నుండే బీసీ లందరూ ఏకతాటిపై వచ్చి ఐక్యత చాటాలని సూచించారు, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చాటాలని పెద్దయ్య యాదవ్ పిలుపునిచ్చారు, రాజ్యాధికారం తోనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని పెద్దయ్య యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి బీసీ, బీసీ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన కోరారు.

## బీజేపీలో చేరిన మాజీ ఎంపిటిసి నీలమ్మ



**చిన్నంబావి సూర్య న్యూస్:** చిన్నంబావి మండలం, బెక్కెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జోగు నీలమ్మ వారి కుమారుడు జోగు రాజు,మహేష్, శ్రీను,వారి కుటుంబ సభ్యులు మరియు మల్లేశ్వరం వెంకటేష్ శుక్రవారం బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రేపు 17 వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బెక్కెం గ్రామంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇరిటంబిచ్చన్న, కాంతయ్య, శశిధర్, సుధాకర్,డిఎన్ రాము, బల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, శ్రీను, శ్రీరామ్, గోవింద్, అన్నల్దస్ రాజు, ఈశ్వర్ సాగర్, హరికాంత్, దిడ్డి వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయండి

### - ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి శిరీష



**ఆత్మకూర్ మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి నందు మండల లీగల్ సర్వీస్కమిటీ ఆధ్వర్యం లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో సహాయ పడి మంచి సేవకుడు అనిపించు కోవాలని తెలిపారు. ప్రమాద సందర్భంలో సహాయం చేసిన వారిపై ఎలాంటి కేసులు ఉండవని సూచించారు. ప్రమాదం జరిగిన అప్పుడే సహాయ పడితే 50% ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అంతకుముందు వైద్యశాల వైద్యులు కవిత మాట్లాడుతూ రక్తహీనతపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రక్తహీనత గలవారు రక్త పరీక్షలు చేయించుకుని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు జీకే రాములు, అశోక్ రావు ,ముక్తేశ్వర్, సీనియర్ న్యాయవాదులు నారాయణగౌడ్, న్యాయవాదులు ముక్తేశ్వర్, రాంచందర్ జి,సాయికృష్ణ, లోక్ అదాలత్ సిబ్బంది స్వప్న, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సెలబ్రేషన్స్కు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలోని కలవరీ ఎంబి చర్చిలో ఈ నెల 16వ తేదీన జరగనున్న క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెవ.ఎస్. వరప్రసాద్ శుక్రవారం ఆహ్వానించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యనం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ క్రిస్మస్ సందేశం శాంతి, ప్రేమ, సేవలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. ఐ. జాకాబ్, టి. ఎ. స్టెఫెన్, జె. ఐ. డేవిడ్, చిన్న రాజు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

### - మరోసారి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని నిరూపించుకున్న రేవల్లి
### - ఒక్క గ్రామంలో మాత్రమే టిఆర్ఎస్ విజయం



**రేవల్లి సూర్య న్యూ:** రేవల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.మొత్తం 9 గ్రామపంచాయతీ లకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 5 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవగా, 1 గ్రామం లో కాంగ్రెస్ పార్టీ (రెబల్) స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు, మరోచోట బిజెపి అభ్యర్థి,ఒక చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కేవలం ఒక గ్రామంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. విజయం సాధించిన అభ్యర్థులు వివరాలు:1) మండల కేంద్రం రేవల్లి లో టప్ప రాజయ్య (కాంగ్రెస్) 120 ఓట్లు మెజారిటీ ,2) కొంకలపల్లి పంపురం రేణుక (కాంగ్రెస్) 40 ఓట్ల మెజారిటీ, 3)కేశంపేట బాధేపల్లి రేవతి 313 ఓట్ల మెజారిటీ (కాంగ్రెస్), 4)బండారాయిపాకుల దుపం రాజు (కాంగ్రెస్ రెబల్) 20 ఓట్ల మెజారిటీ,5) నాగపూర్ అంజలమ్మా (కాంగ్రెస్ రెబల్)297 ఓట్ల మెజారిటీ,6) పాతతండా శ్రీను నాయక్ (కాంగ్రెస్ రెబల్)12 ఓట్ల మెజారిటీ. 7) శానయిపల్లి మేకల కృష్ణయ్య (బీజేపీ)137 ఓట్ల మెజారిటీ ,8) గౌరిదేవిపల్లి సింగిరెడ్డి సురేందర్ రెడ్డి (బి ఆర్ ఎస్) 270ఓట్ల మెజారిటీ తో సమీప అభ్యర్థులపై గెలవడం జరిగింది. 9) తలుపునూర్ గ్రామంలో గౌండ్ల పావని విజయం సాధించడం జరిగింది. ఈ గెలుపుతో గ్రామాలలోని గెలువు అభ్యర్థులు, ప్రజలందరూ టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది.

## ఆరోగ్యం అందరి ప్రాథమిక హక్కు

### - సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయాక్
### - పథకాల మీద అవగహన కల్పించిన జూనియర్ సివిల్ జడ్జి అవినాష్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఆరోగ్యం అందరి ప్రాథమిక హక్కు అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.అవినాష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాన్యాయమూర్తులు మాట్లాడుతూ . ఆరోగ్యం అనేది అందరి ప్రాథమిక హక్కు, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందాలి, దీనినే "అందరికీ ఆరోగ్యం" యూనివర్సల్ హెల్త్ కవరేజ్ అన్నారు. ప్రతి సంత్సరం డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ని ఈ రోజు జరుపుకుంటాం అన్నారు. ఈ రోజు మన లక్ష్యం ఒక్కటే: ఆర్థిక ఇబ్బం దులు లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందిం చాలి, "నా ఆరోగ్యం - నా హక్కు" అనే నినాదంతో ముందుకు సాగుదాం అని సూచించారు. అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సురక్షి తమైన భవిష్యత్తు అందించేం దుకు మన వంతు కృషి చేద్దాం అని కోరారు. భారత దేశంలో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రైవేట్ రంగాన్ని కలుపుకొని పోవడం ద్వారా అందరికీ ఆరోగ్యం అందించవచ్చనీ అన్నారు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది, మందులు, సౌకర్యాలు అందు బాటులో ఉంచి, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించలన్నారు. టీబీ, డెంగ్యూ వంటి వ్యాధు లు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయనీ. ఈ వ్యాధుల నివారణకు, ప్రజారోగ్య వ్యవ స్థను బలోపేతం చేయాలన్నారు. అనారోగ్యం వచ్చినప్పుడు, వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదనీ అన్నారు. గవర్నమెంట్ నుంచి వచ్చే స్కీమ్స్ గురించి వివరించారు. అందరికీ ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం మన లక్ష్యం అన్నారు.ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిచెందుతుందన్నారు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది ని, అత్యాధునిక వైద్య సదు పాయాలను అన్ని వేళలా అందుబాటులో ఉంచాల న్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉండకూడదని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో కూడా ఉందనీ పరిశుభ్రత, మంచి అలవాట్లు పాటించ డం ద్వారా వ్యాధులను నివారించుకోవచ్చుకావచ్చని సూచించారు. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే, మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు . సాధారణ చికిత్స లతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనే అందరికీ ఆరోగ్య భద్రత కల్పించలి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.అందరం కలిసి ఆరోగ్యకరమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చనని తెలిపారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ కే.లక్ష్మిపతి గౌడ్, విజయ్ కుమార్, అశోక్ కుమార్, ఎచ్ సి.వి.కుర్మన్న డాక్టర్.ఎస్.బాలాజీ రావు,ఆర్.ఎం.ఓ పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అయిజ మున్సిపాలిటీపై ప్రభుత్వ నిర్లక్ష్యం

### - 38 వేల జనాభాకు 20 వార్డులా? వెంటనే 30 వార్డులు చేయాలి
### - బీజేపీ హెచ్చరిక



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వార్డుల సంఖ్యను పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా విమర్శించింది. మున్సిపాలిటీ పరిధిలో కేవలం 20 వార్డులు మాత్రమే ఉండటం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదని, ఇది అభివృద్ధిని అడ్డుకోవడమేనని బీజేపీ ఆరోపించింది.అనంతరం మీడియాతో మాట్లాడిన భగత్ రెడ్డి, అయిజ నగర పంచాయతీ 2012లో కేవలం 14,000 జనాభా కలిగి ఉండగా, ప్రస్తుతం 2024-25 నాటికి ఈ జనాభా 38,000 దాటినట్లు స్పష్టమైన అంచనా ఉందని తెలిపారు. జనాభా భారీగా పెరిగినా, ఇప్పటికీ మున్సిపాలిటీలో 20 వార్డులు మాత్రమే కొనసాగించడం ప్రజలపై ప్రభుత్వం చేసిన అన్యాయం అని మండిపడ్డారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఒక్కో వార్డుకు 1300%-%1500 మంది మాత్రమే ఉండాలి. కానీ అయిజలో ఒక్కో వార్డుపై 2,300 నుండి 2,600 వరకు జనాభా భారం పడుతోంది.జనాభా పెరిగినప్పటికీ, మౌలిక వసతులు కూలిపోయాయి. దీని ఫలితంగా నీటి సరఫరా దెబ్బతినడం, శానిటేషన్ అధ్వాన్నంగా మారడం, వీధులు, డ్రైనేజీలు అరణ్యరాజ్యాన్ని తలపించడం వంటి సమస్యలతో ప్రజలు రోజుకో సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.ఈ పరిస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అయిజ అభివృద్ధిని అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమా? అని కంపాటి భగత్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు హెచ్చరించారు.అయిజ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే, వార్డుల పెంపుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఉన్న 20 వార్డులను సరాసరిగా ప్రతి వార్డులో 1000 నుంచి 1200 జనాభాను తీసుకొని, 30 వార్డులుగా పునర్విభజన చేపట్టాలని భగత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే, బీజేపీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అంజి, లక్ష్మన్న, మాధవాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**జడ్చర్ల సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని గోపులాపూర్ సర్పంచ్ అభ్యర్థి శివ దర్శనమ్మ అన్నారు. జడ్చర్ల మండలం గోపులాపూర్ గ్రామం లో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శివ దర్శనము గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. తన తండ్రిపై చూపిన ఆధరాభిమానాలు తమపై చూపి ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించి ఆశీర్వదించాలని, గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని శివ దర్శనం అమ్మ భర్త ఆరోగ్యమయ్య కోరారు. గ్రామ అభివృద్ధి దేంగా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఇలాంటి అవినీతికి తావు లేకుండా పార్టీలకతీతంగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని అన్నారు. తనతోపాటు ప్యానెల్ వార్డు సభ్యులకు ప్రజాప్రతినిధులుగా సేవ చేసే భాగ్యాన్ని గ్రామ ప్రజలు కల్పించాలని కోరారు.

## మీ సేవకుడిగా పని చేస్తా...!

**- నందరాం గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా మారుస్తా...!**

**- సర్పంచ్ అభ్యర్థి సభావట్ హరి సింగ్ నాయక్**



**బాలానగర్ సూర్య:** నన్ను ఆదరించి బ్యాట్ గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకుడిగా పనీ చేస్తానని నందరాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి సభావట్ హరి సింగ్ నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నందారాం గ్రామంలో ఇంటికి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా మారుస్తానని ప్రతిఒక్కరూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని హరిసింగ్ నాయక్ కోరారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ప్రచారం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ప్రచారం జోరుగా కొనసాగింది. కతేపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దోమ శ్రీనివాసరెడ్డి ఇల్లు తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని కావున ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గ్రామంలోని సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.బాల కిష్ట పురంలో హుస్సేన్, గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను కావున అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పిన్నంచర్లలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి లక్ష్మీ కాజన్న ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆదరించండి అభివృద్ధి చేస్త



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని శివనం పల్లి గ్రామానికి చెందిన బి గోవర్ధన్ అయిన వ్యక్తిని ఎస్ సి ఏ సంపత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచినారు. గ్రామ యువ నాయకులు ఉంటూ స్థానికంగా గ్రామ సమస్యలపై పరిష్కరించుకుంటూ వారికి అండదండలుగా ఉన్నారు.వారి యొక్క ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటి ప్రచారం చేస్తూ గ్రామ ప్రజలను కోరుచున్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**కోడేరు, సూర్యన్యూస్:** నేడు జరుగుతున్న స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగారం లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలిచిన తక్షణమే నర్సాయిపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ ను ఇండ్ల మీద నుంచి తొలగించి మైలారం రోడ్డు వెంట పంపడం జరుగుతుందని ఆమె అన్నారు. ఇట్టి విద్యుత్ లైన్‌ను తొలగించేందుకు మంత్రిజూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇందుకుగాను ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా గ్రామంలోని తెలుగు వీధి గుండా వీధి రోడ్లు ఉత్తర, దక్షిణాలు గా ఉన్నాయి ఇట్టి రోడ్లపై చేరుతున్న నీటితో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి కాబట్టి ఈ రోడ్లపై నీళ్లు చేరకుండా తూర్పు దిశగా నీళ్లను తరలించేందుకు చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామన్నారు. ఎరుకలి గేరీ, వడ్డే గేరీ మధ్య చేరుతున్న నీటి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ఇట్టి సమస్యలు కూడా సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామంలో అక్కడక్కడ సిసి రోడ్లు లేవు అట్టి కాలనీలను గుర్తించి తక్షణమే సిసి రోడ్లు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ప్రహరీ నిర్మించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, ఇందుకుగాను గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి నాగారం లక్ష్మి గ్రామ ప్రజలను కోరారు.

# అందరికి ఆమోదయోగ్యమైన పాలన అందిస్తా

**- కోమటికుంట సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి సంకి శ్రీ రాములు**



**లింగాల, సూర్యన్యూస్:** ప్రజలు సర్పంచ్‌గాఅవకాశం ఇస్తే అందరికీ ఆమోదకరమైన పాలనను అందిస్తానని, ఒక్క సారి సర్పంచ్‌గా అవకాశం ఇవ్వాలని కోరుతూ కోమటికుంట కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి సంకి శ్రీరాములు శుక్రవారం కోమటికుంట గ్రామంలో ఇంటింటి ప్రచారన్ని నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించకుండా ప్రణాళిక బద్దంగా పనిచేస్తూ ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా తనకు కేటాయించి న కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అవకాశం ఇస్తే నిజాయితీతో నిస్వార్థంగా పనిచేసి గ్రామ పురోభివృద్ధికి పాటు పడతానన్నారు.

## గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా



**కోడేరు, సూర్యన్యూస్:** ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మండల పరిధిలోని నార్య నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మూడవత్ శివ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే నార్య నాయక్ తండాలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాన న్నారు. అదేవిధంగా గ్రామంలో రెండు బోర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా వాడ వాడకు పైప్ లైన్లు వేసి తాగునీటి సరఫరా అందిస్తాం అన్నారు. అలాగే గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. దానితోపాటు శివుడు, మరియు ఆంజనేయస్వామి దేవాలయ ఆలయాల నిర్మాణానికి సత్వర చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానన్నారు. పెన్షన్ రాని వారిని గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామంలో రేషన్ కార్డు లేని వాళ్లకు కొత్త రేషన్ కార్డులు అందించే సదుపాయం కల్పించి ప్రభుత్వం ద్వారా సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా వృద్ధులకు వైద్య సహాయ కేంద్రం కోసం ముమ్మర చర్యలు చేపట్టి వైద్య సహాయ కేంద్రం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తానన్నారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు లేని కాలనీలను గుర్తించి సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధిలో నార్య నాయక్ తండాను మరింత అభివృద్ధిలోకి తీసుకువస్తానన్నారు.

## గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా



**కోడేరు, సూర్యన్యూస్:** నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బి.వెంకటస్వామికి కేటాయించిన బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మండల పరిధిలోని బాడిగ దిన్నె గ్రామంలో మరియు బాడిగ దిన్నె తండాలో చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గెలిచిన తక్షణమే గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా సాగునీటికి నోచుకోని వ్యవసాయ భూములకు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కేఎల్ఐ కాల్వలల ద్వారా ప్రతి రైతుకు సాగునీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే బాడిగ దిన్నె గ్రామంలో మరియు బాడిగ దిన్నె తండాలో సిసి రోడ్లు లేని కాలనీలను గుర్తించి సిసి రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే బాడిగదిన్నె తండాలో వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకున్నది ఇట్టి వాటర్ ట్యాంకును తొలగించి కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం ఏర్పాటు చేస్తానన్నారు. అ దే వి ధ ం గా బాడిగదీన్నే గ్రామంలో గ్రామపంచాయతీ లేనందున నూతన గ్రామ పంచాయతీ కార్యాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలో అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఆర్మీ నుంచి రిటైర్డ్ అయి గత పదేళ్లకు పైగా బాడిగ దీన్నే గ్రామానికి మరియు బాడిగ దిన్నె తండాకు సేవ చేస్తున్నానని ఇట్టి సేవను గుర్తించి సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోతానని, అందుకుగాను గ్రామ ప్రజలు బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- కోమటికుంట సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి విశ్వనాథం**



**లింగాల, సూర్య న్యూస్:** సర్పంచ్ గా గెలిపిస్తే కోమటికుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి ఇంజమూరి విశ్వనాథం అన్నారు. శుక్రవారం కోమటికుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి తనకు గెలిపిస్తే గ్రామంలో చేయబోయే పనులను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో సిసి రోడ్లు,వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా దృష్టిస్తారిస్తానని అన్నారు. తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించాని అన్నారు. సర్పంచ్ గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఉంటుకుంట తండా అభివృద్ధికి కృషి చేస్తా

### - సర్పంచ్ అభ్యర్థి దేగావత్ దాసు నాయక్



**బాలానగర్ సూ ర్య:** ఉంటూ కుంట తండా అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి దేగావత్ దాసు నాయక్ అన్నారు. శుక్రవారం బాలానగర్ మండలంలోనిరూప్లానాయక్ తండాదేగావత్ తండా ఉంటూకుంట తండాలలో ప్రజలతో ర్యాలీగా తరలివచ్చి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు నాయక్ మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే ఉంటు కుంట తండాలో సిసిరోడ్ల ఏర్పాటు వీధిదీపాలఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతం తో పాటు తండాలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు బ్యాటు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి దాసు నాయక్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో భద్రు నాయక్, తుకారాం నాయక్, పురం దాస్, భీక్య నాయక్, లచిరాం నాయక్, టిక్య నాయక్, బావ్ సింగ్, జై రామ్, తార్య , మహిళలు, యువకులు,పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవకురాలిగా పని చేస్తా...!

### - జీడిగుట్ట తండా గ్రామపంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా

### - సర్పంచ్ అభ్యర్థి కేతావత్ మంగమ్మ కృష్ణా నాయక్



**బాలానగర్ సూర్య:** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి ఉంగరం గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే మీ సేవకూరాలిగా పనీ చేస్తానని జీడిగుట్ట తండా సర్పంచ్ అభ్యర్థి కేతావత్ మంగమ్మ కృష్ణనాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జీడిగుట్ట తండా పంచాంగుల గడ్డ తండాలలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మంగమ్మ కృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. తండాలలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు దేవాలయాల అభివృద్ధి, పాఠశాల అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగమ్మ కృష్ణ నాయక్ ఓటర్లను కోరారు.

## గ్రామాలు మారాలంటే మార్గం ఒక్కటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### - సర్పంచ్ అభ్యర్థి పాత్లావత్ మారు హతి రామ్ నాయక్



**బాలానగర్ సూర్య :** జీడిగుట్ట తండా గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం వాడివేడీగా కొనసాగుతుంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మారు హతిరాం నాయక్ పంచాంగుల గడ్డ తండా కుషాయిగూడ తండాలలో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా పాతావత్ మారు హతిరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. అందుకే కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే జీడిగుట్ట తండాను సిసి రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజీ వీధిదీపాల ఏర్పాటు మరియు గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మన ప్రభుత్వం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగాఉపయోగించుకొని ప్రతిఇంటికివెళ్లి ప్రజలకు వివరిస్తామని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద్ నాయక్, పాండు నాయక్, నామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి

## నందరాం గ్రామాన్ని అభివృద్ధిలో నడిపిస్తా

### - సర్పంచ్ అభ్యర్థి హరికిషన్ నాయక్



**బాలానగర్ సూర్య :** మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి నన్ను ఆశీర్వదించండి నందారం గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి సభావట్ హరికిషన్ నాయక్ కోరారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని నందవరం గ్రామంలో ప్రజలతో కలసి ర్యాలీగా తరలివచ్చి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభావట్ హరికిషన్ నాయక్ మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే నందారం గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతం తో పాటు తండాలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని హరికిషన్ నాయక్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉమాకాంత్ దశరథ్, నర్సింలు, శ్రీశైలం, రాఘవేందర్, కృష్ణయ్య, శ్రీను, రాజు, మహిళలు, యువకులు,పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పాటు పడతాను

### - కొత్తకుంటపల్లి సర్పంచ్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి జ్ఞానేశ్వర్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొత్తకుంటపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ రెడ్డి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ వచ్చానని, సర్పంచ్‌గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహాయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. గ్రామంలో అంతర్గత రహదారులను సిసిలుగా మార్చడంతో పాటు డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎన్నో ఏళ్లుగా సమస్యలతో ఉన్న గ్రామాన్ని ప్రజల సహకారంతో అంచలంచలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ బలపరిచిన వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### - జీలుగుపల్లి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పాండు నాయక్



**లింగాల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని జిలుగు పల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కాట్రావత్ పాండు నాయక్ జిలుగుపల్లి గ్రామం, జిలుగు పల్లి తండా లో ఇంటింటికి వెళ్లి తనను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ సర్పంచ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని చెపుతూ తన ఎన్నికల ప్రచారన్ని సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చుతున్నదని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. ప్రజల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అంతర్గత రహదారులు మౌలిక వసతుల కల్పనకు చర్య తీసుకుంటానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో జిలుగుపల్లి, జిలుగు పల్లి తండా లలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులను చేపడతానని అన్నారు.అదే విదంగా తనతో పాటు కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

### - మగ్దుంపూర్ సర్పంచ్ అభ్యర్థి పసుపుల బొజ్జమ్మ



**లింగాల, సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మగ్దుంపూర్ గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండల్ రావు, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి పసుపుల బొజ్జమ్మ మగ్దుంపూర్‌లో ఇంటింటి ప్రచారాన్ని రింగ్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను అన్నారు. సర్పంచుగా తనకు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.గ్రామంలో అంతర్గత రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. రింగ్ గుర్తుకు ఓటు వేసి తానకు ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చుతానని అన్నారు. అదేవిధంగా తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించి గ్రామ అభివృద్ధికి దొహదపడేవిధంగా అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

## నన్ను ఆశీర్వదించండి గుండేడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### - సర్పంచ్ అభ్యర్థి అనురాధ శ్రీశైలం



**బాలానగర్ సూర్య :** నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గుండెడు గ్రామ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి అనురాధ శ్రీశైలం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బాలానగర్ మండలంలోని గుండేడు గ్రామంలో ప్రజలతో ర్యాలీగా తరలివచ్చి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనురాధ శ్రీశైలం మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పెద్దలతో కలిసి గుండేడు గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతంతో పాటు తండాలో ఇతర మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి అనురాధ శ్రీశైలం ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లింగు నాయక్, రాఘవేందర్ రెడ్డి, జగదీష్ గౌడ్, సత్యం, రవి గౌడ్, దిప్లా నాయక్ నర్సింలు, సత్యనారాయణ, చెన్నకేశవులు తుల్చా, మహిళలు, యువకులు, పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆలోచించి బ్యాట్ గుర్తుకు ఓటు వెయ్యి అవ్వ

### - నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్త

**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బయనగిరి సుధారాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఎస్సీ కాలనీలో ఓ ఇంటి సమీపంలో అవ్వ దగ్గరికి వెళ్లి బ్యాలెట్ పేపర్ పై ఉన్న బ్యాట్ గుర్తు చూపించి ఓటేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సుధారాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వాడా వాడ తిరుగుతూ జోరుగా ప్రచారం చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో మాట్లాడి మన గ్రామ అభివృద్ధికి తోడు పడతానని ఆమె తెలిపారు. ఈ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతొ గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.



## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అక్షర : అభినందించిన కలెక్టర్



కల్వకుర్తి సూర్య న్యూస్ : కల్వకుర్తి పట్టణంలోని విస్డం స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి. అక్షర జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ -17 విభాగంలో ఫుట్ బాల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈనెల 18న జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో జరుగనున్న పోటీలలో అక్షర పాల్గొననుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి అక్షరను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించి శాలువాతో సత్కరించారు. జాతీయస్థాయి క్రీడలో రాణించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, పాఠశాల నిర్వాహకులు ఉన్నారు.

## జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్-ఎస్ సెక్షన్ అమలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




గద్వాల సూర్యన్యూస్: జోగులాంబగద్వాల్ జిల్లా పరిధిలో జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష 2026 కోసం మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వివరాలు 1మౌంటెశ్వర రెసిడెన్షియల్ హై స్కూల్ అలంపూర్ 2ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల్ 3గర్ల్స్ హై స్కూల్, గద్వాల్ 4బాయ్స్ హై స్కూల్ గద్వాల్ కావున పరీక్ష రోజున అంటే 13-12-2025 ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు, పరీక్షా కేంద్రాల చుట్టూ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ 2023ను అమలు చేయనున్నట్టు జిల్లా ఎస్పీ ప్రకటించారు. ఈ సెక్షన్ ప్రకారం పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధం. శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏ సమూహాలు, జనం గుంపులు గుమిగూడటం అనుమతించబడదు. పై నిబంధనలను ఉల్లంఘించే ఎవరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుని, శిక్షార్హులుగా పరిగణిస్తామని పోలీసులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రజలు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మార్కెట్‌కు భారీగా వరి ధాన్యం

నవాబుపేట్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు భారీగా ఆర్ఎన్ఆర్ వరి(సన్నరకం) ధాన్యం రావడం జరిగింది. శుక్రవారం ఒక్కరోజే మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 25,284 బస్తాలు రాగా,క్వింటాకు గరిష్టంగా రూ.2,859ధర లభించగా, క్వింటాకు కనిష్టంగా రూ.1,811ధర పలికింది.మధ్య రకానికి క్వింటాకు రూ.2,690ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## నేడు ఆల్ పెన్షనర్ల జిల్లా మహాసభ

పాలమూరు సూర్య న్యూస్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిఏపిఆర్పి ఏ)మహబూబ్ నగర్ జిల్లా శాఖ ద్వితీయ మహాసభను నేడు జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ బి.ఇ.డి కళాశాల ప్రాంగణంలోని గాంధీ మెమోరియల్ మీటింగ్ హాల్లో నిర్వహించనున్నామని ఆ సంఘం అధ్యక్షులు కే రామదాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే మహాసభకు టాప్రా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు జనార్దన రెడ్డి,రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. పెన్షనర్ల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి,రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించడం తో పాటు గత కార్యక్రమాల సమీక్ష, నూతన కమిటీ ఎన్నిక,భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోనున్నామని తెలిపారు. మధ్యాహ్నం భోజన వసతి కూడా ఏర్పాటు చేశామని పెన్షనర్లు సకాలం లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా నాయకులు పి.మృత్యుంజయరాజు, జి.రాములు, టి. లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జోరుగా ప్రచారంలో అభ్యర్థులు.. గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు..



సూర్య ఉండవెల్లి న్యూస్ : ఈనెల 17న మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు వార్డు నెంబర్ల గెలుపు కోసం అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపు కోసం రాత్రి పగలు విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే విధంగా బతిమాలుకుంటూ. ఇంటింటి తిరిగి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ఏకగ్రీవం కానీ అభ్యర్థులు పోటా పోటీగా గెలుపు కోసం ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. అభివృద్ధి కోసం పాటుపడతామని సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించడంతో అభ్యర్థులు అభివృద్ధి చేసే వ్యక్తిని ఎన్నుకునేందుకు ఓటర్లకు అవకాశంగా మారింది. ప్రతి గ్రామ పంచాయతీలోనూ. సుమారు 8 మంది పైగా సర్పంచుగా పోటీ భరిలో నిలిచారు. పోటీలో ఉండే మహిళలు సర్పంచులు కూడా శ్రమిస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామ సమస్యలు తీరుస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సమస్య లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీ నుంచి నిధులు తెచ్చి. అభివృద్ధి చేస్తామని. ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థులు తమ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని ప్రతిపక్ష పోటీ సర్పంచ్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. తక్కువ సమయం ఉన్నందున. మూడో విడత జరిగే సర్పంచు వార్డ్ నెంబర్ లో ఎన్నికల్లో ఉండవల్లి మానవపాడు మండలాల్లోని పోటీ అభ్యర్థులు తమ తమ అభ్యర్థి లు గెలుస్తామని ధీమ వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా బుధవారం నాడు జరిగే ఎన్నికల్లో ప్రతిపక్షమ అధికార ప్రాక్షమా ఆదిత్య త ప్రాధాన్యత సంచరించుకుంటుందో వేచి చూడాల్సిందే.

## నారాయణపేట-మక్తల్ ప్రధాన రహదారి ఊట్కూర్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు



ఊట్కూర్ సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల కోడ్ ను పటిష్ఠంగా అమలు చేసేందుకు అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, నారాయణపేట-మక్తల్ ప్రధాన రహదారిపై ఉన్న ఊట్కూర్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్ ఎస్ టి టీమ్ అధికారులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ?జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎస్.ఎస్.టి. టీం ఇన్‌ఛార్జ్ సురేష్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ముఖ్యంగా డబ్బు, మద్యం, ఇతర అక్రమ వస్తువుల రవాణాను అరికట్టే ఉద్దేశంతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేసేందుకు అనధికారికంగా తరలిస్తున్న వస్తువులను పట్టుకోవడానికి అధికారులు ప్రయాణీకుల లగేజీతో పాటు, వాహనాల డిక్కీలను, అనుమానాస్పదంగా కనిపించిన ప్రదేశాలను తనిఖీ చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో భాగంగానే ఈ తనిఖీలను చేపట్టినట్లు టీం ఇన్‌ఛార్జ్ సురేష్ తెలిపారు. ప్రయాణీకులు తమ వెంట సరైన పత్రాలు లేకుండా అధిక మొత్తంలో నగదును (రూ. 50,000/-కు మించి) తీసుకువెళ్లరాదని, నిబంధనలను పాటించి అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ?ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.టి. టీం సభ్యులు ఆశిరెడ్డి, పోలీసు సిబ్బంది వంశీకృష్ణ పాల్గొన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## అయిజ 2వ వార్డు వెంకన్న కట్ట- ఎస్సీ కాలనీ శిథిల రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలి: కమిషనర్‌కు వినతి



ఐజ సూర్య న్యూస్ : అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో వెంకన్న కట్ట దగ్గర నుండి ఎస్సీ కాలనీకు వెళ్లే సీసీ రోడ్డు పూర్తిగా శిథిలమై ప్రమాదాలకు నిలయంగా మారిందని, తక్షణమే ఆ రోడ్డును మరమ్మతులు చేయాలని పట్టణ ప్రజల తరఫున మున్సిపల్ కమిషనర్ సిహెచ్. సైదులు గారికి వినతిపత్రం సమర్పించారు. పట్టణ ప్రజల తరపున దండోరా ఆంజనేయులు మాదిగ, శాస్త్రి తదితరులు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వారు కమిషనర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, 2వ వార్డులో వెంకన్న కట్ట నుండి మాదిగ వాడకు వెళ్లే ఈ మార్గం మూడు రోడ్ల చౌరస్తాగా ఉండి, నిరంతరం రద్దీగా ఉంటుంది. అయితే, రోడ్డు పూర్తిగా శిథిలమై గుంతలు పడటం వల్ల వాహనదారులు తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే, శిథిలమైన రోడ్డు పక్కన ఉన్న కాలువల్లో మురుగు నిలిచి, దుర్వాసన వెదజల్లుతోంది. ఈ దుర్గంధం కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల వారికి రకరకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య గురించి గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలిపినా కూడా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వారు వాపోయారు. ప్రమాదాల బారి నుంచి ప్రజలను కాపాడటానికి, తాత్కాలికంగానైనా వెంటనే ఈ సీసీ రోడ్డు మరమ్మతులను చేపట్టాలని పట్టణ ప్రజల తరపున వారు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో దండోరా ఆంజనేయులు మాదిగ, శాస్త్రి పాల్గొన్నారు.

## జోరుగా ప్రచారంలో అభ్యర్థులు.. గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు..

సూర్య ఉండవెల్లి న్యూస్ : ఈనెల 17న మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు వార్డు నెంబర్ల గెలుపు కోసం అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపు కోసం రాత్రి పగలు విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే విధంగా బతిమాలుకుంటూ. ఇంటింటి తిరిగి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ఏకగ్రీవం కానీ అభ్యర్థులు పోటా పోటీగా గెలుపు కోసం ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. అభివృద్ధి కోసం పాటుపడతామని సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించడంతో అభ్యర్థులు అభివృద్ధి చేసే వ్యక్తిని ఎన్నుకునేందుకు ఓటర్లకు అవకాశంగా మారింది. ప్రతి గ్రామ పంచాయతీలోనూ. సుమారు 8 మంది పైగా సర్పంచుగా పోటీ భరిలో నిలిచారు. పోటీలో ఉండే మహిళలు సర్పంచులు కూడా శ్రమిస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామ సమస్యలు తీరుస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సమస్య లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీ నుంచి నిధులు తెచ్చి. అభివృద్ధి చేస్తామని. ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థులు తమ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని ప్రతిపక్ష పోటీ సర్పంచ్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. తక్కువ సమయం ఉన్నందున. మూడో విడత జరిగే సర్పంచు వార్డ్ నెంబర్ లో ఎన్నికల్లో ఉండవల్లి మానవపాడు మండలాల్లోని పోటీ అభ్యర్థులు తమ తమ అభ్యర్థి లు గెలుస్తామని ధీమ వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా బుధవారం నాడు జరిగే ఎన్నికల్లో ప్రతిపక్షమ అధికార ప్రాక్షమా ఆదిత్య త ప్రాధాన్యత సంచరించుకుంటుందో వేచి చూడాల్సిందే.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న ఐజీ



**అమరచింత, సూర్య న్యూస్:** రెండో విడత స్థానిక ఎన్నికల లో భాగంగా ఐజి రమేష్ రెడ్డి పోస్టల్ బ్యాలెట్ ద్వారా శుక్రవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమరచింత మండలం మస్తిపురం గ్రామ నివాసి అయిన ఐజి రమేష్ రెడ్డి తమ ఓటు హక్కును బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. కాగా ఆదివారం జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా స్వగ్రామానికి కొచ్చి అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకుని పోస్టల్ బ్యాలెట్ ను ఎంపీటీవో తో కలిసి ఎన్నికల ప్రొసీడింగ్ అధికారికి అందజేశారు. మస్తి పూర్ గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే గడువు ముగిసికేసరికి 28 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన నల్లాల నకిన మౌని బాలరాజ్ మృతి చెందారు. యువ జ్యోతి యువజన సంఘం సభ్యులు బండారి శ్రీనివాసులు శుక్రవారం ఐదువేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, ఆనంద్, రాజేష్, వంశీ యాదవ్, అనిల్ గౌడ్, రమేష్ యాదవ్, రామకృష్ణ, రవి గాంధీ, మహేష్, రమేష్, గణేష్, హరికృష్ణ, ఇందిరానగర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** పోస్టల్ ఓటింగ్ నమోదు ప్రక్రియలో భాగంగా వివరాలు సక్రమంగా నమోదు చేయాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ యాదయ్య సూచించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ నమోదు ప్రక్రియను పరిశీలించి, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పంపిణీ కేంద్రం ఏర్పాటు గురించి, స్థానిక ఎంపీడీవో శ్రీపాదను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో శ్రీరామ్ రెడ్డి ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోలోరో వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో మద్యం మత్తు లో బైక్‌ను ఢీకొన్న బొలెరో వాహనండ్రైవర్ బైక్‌పై ప్రయాణిస్తున్న కబులా హుస్సేన్ (50) మృతికి కారణయ్యారు బొలెరో వాహనం డ్రైవరు మద్యం మత్తులో అతివేగంగాదారిలో వస్తున్న ఇద్దరు వ్యక్తులను తప్పించి మూడో వ్యక్తి కబుల హుస్సేన్ ను ఢీకొట్టడం జరిగింది. డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా దూసుకువెళ్లడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన జరిగినప్పుడు డ్రైవర్ మద్యం మత్తులో స్పృహ లేకుండా ఉన్నాడని స్థానికులు తెలిపారు. కాగా కబులహుస్సేన్ ఒక చేనేత కార్మికుడు.తన భార్య అచ్చు అతికేందు వెళ్ళన భార్యను తీసుకురావడానికి వెళ్లి తీసుకువస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు ఈ సంఘటన వల్ల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఓటు హక్కు పై ఓటర్లకు అవగాహన



**ఇటిక్యాల సూర్యా న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అర్ఫదిన్ ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలం కొత్త దేవరపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతి సారధి ప్రభుత్వ కళాకారులు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు.సారధి కళాకారులు రాహుల్.. హజరత్ ప్రజలకు ఓటు హక్కు పై తమ ఆటపాట మాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు.. పెద్దలు.. మహిళలు.. గ్రామ యువత పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు





**గట్టు సూర్య న్యూస్ :** శుక్రవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఇందువాసి గ్రామ సర్పంచ్ సుధీర్ గౌడ్ తల్లి ఈడిగా లక్ష్మి మరియు తప్పెట్లమోర్స్ గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం మరియు మాచర్ల గ్రామ సర్పంచ్ వజ్రమ్మ తిమ్మప్ప లను బాసు హనుమంతు నాయుడు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థుల్లో సమాజ స్ఫూర్తి కోసం వాయిస్ 4



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** విద్యార్థుల్లో సమాజ స్ఫూర్తి కల్పించడం కోసం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో ప్రతి సంవత్సరం వాయిస్ 4 గర్ల్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ నారాయణపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవసేన తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ఇది 3 భాగాలుగా విభజించడం జరుగుతుందనీ తెలిపారు. ఒకటి పరిచయ్,రెండు దిశ,మాడు సఖీపీర్‌గా ఉంటాయని అన్నారు. పరిచయ్‌లో విద్యార్థులు పదవ తరగతి తరువాత వాళ్ళ గోల్స్ సాధించడంలో దృష్టి పెడతారని అన్నారు. దిశ ఇందులో విద్యారులు విద్యా, భవిష్యతు ప్రణాలిక, అంగం, లైంగికత, పోషణ, మానసిక ఆరోగ్యం వివిధ నైపుణ్యాలు నేర్చుకోవడం ప్రారంభిస్తార న్నారు. లీడర్ వుండవలసిన అంతల గురించి నేర్చుకోని సఖివేర్‌లో విద్యార్థులు ఒకనాయకులుగా వారు నేర్చుకున్నది ఇతర తరగతుల విద్యార్థులకు నేర్పి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం 10 రోజులు కొనసాగుతుందనీ తెలిపారు. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందనీ. సమాజంలో ధైర్యంగా నిలబడే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుందన్నారు.

## డీఎస్పీని కలిసిన కురుమిద్ద సర్పంచ్ పుల్లగూర్ల కృష్ణారెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మండల పరిధిలోని కురుమిద్ద గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన పుల్లగూర్ల కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు శుక్రవారం డిఎస్పి సాయిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బుక్కే అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కృష్ణారెడ్డికి, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలరాజ్ గౌడ్, కొప్పు నాగరాజు, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఊట్కూర్ మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

### సెకండ్ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడతలో ఉద్యోగుల ఓటింగ్ - మూడు పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** సెకండ్ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడతలో భాగంగా ఊట్కూర్ మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శుక్రవారం డిసెంబర్ 12న ప్రారంభమైంది. మండల పరిధిలోని మొత్తం 23 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 20 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను అధికారులు నిర్వహించారు. మొదటి రోజు ఓటింగ్ ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కిశోర్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను శుక్రవారం సజావుగా సాగింది. ఇప్పటి వరకు సర్పంచ్ పదవికి 108 ఓట్లు, అలాగే వార్డు సభ్యుల స్థానాలకు 98 ఓట్లు నమోదయ్యాయి. ఈరోజు డిసెంబర్ 13న రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను అదే సమయాల్లో నిర్వహించనున్నాం అని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలో పోలీసులు భద్రతను పెంచి చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.

## ప్రశాంతమైన ఎన్నికలే పోలీసుల లక్ష్యం : ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే పోలీసుల లక్ష్యం అని నారాయణపేట జిల్లా ఎస్పి. డాక్టర్ వినీత్ అన్నారు.ఎనికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో శుక్రవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కువినియోగించుకోవాలని అన్నారు.నిర్భయంగా ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం, ఓటు మన హక్కు అనే నినాదాలతో ఈ ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూస్తే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన అతి-సున్నితమైన గ్రామాల లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్ట మైన ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ప్రజలకు కీలక సూచనలు చేస్తూ,ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపె ట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తు లు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీ సుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ అన్నారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పు డూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసు కుంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్ఐ లు రాముడు, వెంకటేశ్వర్లు, నరేష్, రాజు, శివ శంకర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాహుబలి వంకాయ



**కోస్గి సూర్యన్యూస్:** కూరగాయల్లో రాజుగా పిలువబడే వంకాయ సాధారణంగా నాలుగు అంగుళలా సైజు వరకు అగుపిస్తుంటాయి. కాని ఈ చిత్రంలో మీరు చూస్తున్నది టెంకాయ అంత పరిమాణంలో అతిపెద్ద సైజులో కాసిన వంకాయ. నారాయణ పేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన పెద్ద కంకనీ వెంకటమ్మ తన ఇంటి దగ్గర పెరటి తోట సాగుచేస్తోంది. నాలుగు నెలల క్రితం అందులో కొన్ని వంకాయ మొక్కలు నాటగ ఒక మొక్కకు సుమారు అర కిలో బరువుతో 8 అంగుళాలు పొడవుకు పైగా ఏకంగా ఈ భారీ వంకాయ కాసి అందర్ని ఆశ్చర్య పరచింది. సాధారణంగా ముళ్ళ వంకాయ రకానికి చెందిన వంకాయలు ఇంత పరిమాణంలో ఉండవని, ఆరోగ్యకర నేల,సమృద్ధిగా మంచి పోషకాలు, నీరు అందటం వల్ల కాయ ఈ సైజు కు ఎదిగిందని అక్కడి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం శనివారం వివరించారు.

## నియంతల పాలనకు ముగింపు పలుకుదాం

### - సవాయిగూడెం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి.శ్రీలతను గెలిపించండి
### - ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రెండేళ్లుగా గ్రామ లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, నాయకుల పెత్తనం కోసం గ్రామలో కలహాలు సృష్టించి పబ్బం గడుపుతున్నారని.. బిఆర్ఎస్ అభ్యర్థి.శ్రీలతను గెలిపిస్తే గ్రామ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని మంత్రి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అన్నారు.రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆయన సవాయి గూడెం,పెద్దగూడెం తాండా, పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సవాయి గూడెం గ్రామలో నియంత పాలనకు చరమగీతం పాడాలని, గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసిందని... గ్రామాల్లో అభివృద్ధి పచ్చదనం, పరిశుభ్రత ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో మాజి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్. మహేశ్వర్ రెడ్డి, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాణిక్యం, వేణు రెడ్డి, విజయ్ కుమార్, ధర్మా నాయక్, గంధం పరంజ్యోతి, శివన్న, చిట్యాలరాము, మాజీ కౌన్సిలర్స్ బండారుకృష్ణ, ఉంగ్లం. తిరుమల్, ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓటు వేయండి సంకాపురం రాముడు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండలం, సంకాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కురువ రామాంజనేయులు (ఉంగరం గుర్తు) తరపున అయిజ మండల సింగిల్‌విండో మాజీఅధ్యక్షులు సంకాపురం రాముడు బుధవారం. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంకాపురం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను పలకరించి, సర్పంచ్‌గా కురువ రామాంజనేయులును గెలిపిస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ప్రతి ఓటరుకు తమ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంకాపురం రాముడు విజ్ఞప్తి చేశారు. ఓటర్లతో ఆయన మామకత్వంగా మాట్లాడి మద్దతు కూడగట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ఓటరు మహాశయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ఇస్నాతి సుధాకర్‌ను గెలిపించాలి



**పాలమూరు సూర్య న్యూస్ :** హన్వాడ గ్రామ అభివృద్ధి కోసం విష్ణుమూర్తి సుధాకర్ ను గెలిపించాలని డిసిసి అధ్యక్షులు సంజీవ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర నియోజకవర్గం హన్వాడ మండల కేంద్రం హన్వాడ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ అభ్యర్థి ఇస్నాతి సుధాకర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు యాదవ్,రియాజ్, హన్వాడ గ్రామ సీనియర్ హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాల్గొనారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ఎలక్షన్ అధికారులు

### - గెలిచిన సర్పంచులను అవహేళన చేయడం సరికాదు
### - ఎమ్మెల్యే మెఘారెడ్డి అహంకారం తగ్గించుకోవాలి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:**వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అధికార పార్టీకి ఎలక్షన్ అధికారులు కొమ్ముకాస్తూన్నారని...మద్యం, డబ్బులు ఏరులై పారుతున్న చట్టపరంగా చర్యలు తీసుకోవడం లేదని...స్థానిక ఎమ్మెల్యే. మేఘా రెడ్డి గెలిచిన సర్పంచ్లను మతిస్థిమితం లేకుండా మాట్లాడటాన్ని బేసరత్తుగా ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని బిజేపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు.వనపర్తి మండలం క్రిష్టగిరి గ్రామంలో బిజెపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి.మనీషా గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేకపోయాడని, ప్రజలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రెండో విడతలో చిట్యాల, అచ్యుతాపురం, కీర్యా తాండ, దత్తాయపల్లి, కిష్టగిరి, పెద్దగూడె, వశ్యతాండ, మెంటెపల్లి, చందాపూర్ గ్రామాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, తిరుపతయ్య, అరవింద్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర సూర్య న్యూస్ :** ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు ఢోకూరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ తరపునుండి బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థి రెడ్డి సూర్యనారాయణ. ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలోని పూర వీధుల గుండా తిరుగుతూ గ్రామంలోని ప్రచారాన్ని కొనసాగించారు అనంతరం కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.డోకూర్ గ్రామానికి సంబంధి. రెండో విడతలో ఇందిరమ ఇండ్లు. మంజూరు చేపిస్తామని. డోకూరు నుండి చౌదరిపల్లి వరకు రోడ్డు.సౌకర్యం. రైల్వే ట్రాక్ కింద అండర్ గ్రౌండ్ వరకు పెండింగ్లో ఉన్న. తొందరగా పూర్తి చేస్తామని.పింఛన్లు. సంక్షేమ పథకాలు డోకూరు గ్రామ ప్రజలకు ఏం అవసరం ఉన్నా. ప్రభుత్వము ఉన్నప్పుడు. సర్పంచూ.గా ఎమ్మెల్యే జిఎంఆర్ .బలపర్చిన.వ్యక్తి. రెడ్డి.సూర్యనారాయణ.. వర్డ్‌మెంబర్లు.... గెలిపించుకొని. రావాలని .నేను. మీకు. హుణత. వరకు.పథకాలు. అందిస్త.అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సుశీల. రెడ్డి సూర్య నారాయణ.. డోకూర్. .సర్పంచ్. రామకృష్ణారెడ్డి. బింరెడ్డి.. రాఘవరెడ్డి.. మొగలన్న. సతీశ్ .శ్రీనివాసరెడ్డి. బాలరాజు. ఆటో.రాములు. ముందడి ప్రవీణ్ కుమార్. వార్డు మెంబర్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేషంపల్లిలో జోరందుకున్న కాంతమ్మ ప్రచారం



**మల్దకల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని శేషం పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పెద్దలు, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగించారు. శేషం పల్లి గ్రామంలో జరిగిన ప్రచారంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, గ్రామ పెద్దలు అన్నారు. ఆడపడుచులకు అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సన్నబియ్యం, ఉచిత కరెంటు, సబ్సిడీ సిలిండర్లు, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ అనేక పథకాలు మహిళల పేరిట అందిస్తుందని వారు పేర్కొన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎస్. కాంతమ్మ గుర్తు కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాప్, సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని మీ కంటి ముందు ఉంచుతాం

### - సర్పంచ్ అభ్యర్థి పెద్దబ్బాయి లక్ష్మీ జయరాములు



**మల్దకల్ సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నేతువానిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెద్దబ్బాయి లక్ష్మీ జయరాములు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరుతూ... గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, కష్టం విలువ తెలిసిన నాయకురాలుగా మన కష్టాలు తీర్చే నాయకురాలుగా మీ ముందుకు వస్తున్న ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి ప్రారమావదిగా భావించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధిని మీ కంటి ముందు ఉంచుతానన్ని తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వై సత్యరెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, అజయ్ సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజాసేవ కై నీ ముందుకు వస్తున్న పెద్దబ్బాయి లక్ష్మీ జయరాములు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను వేడుకుంటుంది.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757